# చివరకు మిగిలింది X

రచన :
పి. శారదారాణి

ఉన్నట్టుండి ఆకాశం మేఘావృతమై చూస్తుండగానే సన్నని జల్లు ప్రారంభమైంది: సన్న సన్నగా పట్టున్న జలబిందువులు కొద్దిక్షణాల్లో భయభీతిని గొలిపే గాలివానగా మారిపోయాయి.

క్షణక్షణానికి వర్షపు ఉధృతం హెచ్చిపోవడంతో ఇవాళో రేపో అన్నట్టున్న కిటికీ తలుపులు మూసి, వంటిల్లు సర్దుకోవడంలో నిమగ్నమైయ్యుంది ఉష:

గదిలో భాస్కర్ వకడూ మంచం మీద పడుకుని దీర్ఘాలోచనల్లో సతమతమవుతున్నాడు: గతం: యిప్పటికీ మంచిదిగానే కనిపిస్తుంది. భవిష్యత్తుముందు అందులోకీ తనలాంటి నిర్భాగ్యులకి: నిరుపయోగమై దమ్మిడీ విలువచేయని తనబోటివాళ్ళని సృష్టించడంలో భగవంతునిభావం లేశమైనా అంతుపట్టదుగదా: తనకి ఏమాత్రం ఆశలు; అదృష్టాలు వున్నాయని సృష్టించి బాధపరుస్తున్నట్లు?

వద్దన్నకొద్దీ తనకి గతమే గుర్తువస్తోంది: ఆనాడు తనూ గ్రాడ్యుయేట్ ననిపించుకుని బి.ఏ. పట్టాతో ఊరుమీద పడినప్పుడు తనంత అదృష్టవంతుడు మరోడు లేడని జబ్బ చరుచుకున్నాడు: తనలాంటి పస్టుక్లాస్ బి.ఏ కోసం పెద్దపెద్ద ఆఫీసర్లు ఎదురు చూస్తుంటారని, ఏ కంపెనీలోకి వెళ్ళినా కళ్ళకద్దుకుని ఉద్యోగం ఇస్తారని, కారూ, నౌకర్లమధ్య దర్జాగా జీవితం వెళ్ళబుచ్చడమే ఇహమిగిలింది. అని ఏవేవో తీయని ఊహాలతో తేలిపోయాడు: కాని అవన్నీ వట్టి పగటి కలలని: కొద్దికాలానికే తేలిపోయింది: అంతేనా! తనవంటి దురదృష్టవంతుడు మరోడు ప్రపంచంలో లేడని కూడా రానురానూ బాగా రూఢిపడిపోయింది:

అర్థశూన్యం; భాగ్యశూన్యం అనే భావిస్తున్న తనకి; విధివికటంగా నవ్వుతూ; అంతేనా? దృష్టికూడా శూన్యమే! నని తిప్పి చెప్పి చెళ్ళున చెంపదెబ్బయిచ్చి పోయింది ఏడాదిక్రితం.

సాంతం ఏడ్పించడం దేనికనో: గతానుభూతాల్లో ఒకటనో: నెమరువేసుకోదగ్గ జీవన పుటలనో మధ్యమధ్య రెండు టెంపరరీ ఉద్యోగాలు చేసాడు: ఇంతలోకే కంటికి 'ఎఫెక్టయి' నల్లగుడ్డు మీద ఏవో తెల్లని మచ్చలు ఆవర్భవించాయి: అవి ఆపరేట్ చేస్తేగాని పోవని ఖచ్చితంగా చెప్పాడు డాక్టరు: అసలు మందుకేగతిలేక తనుంటే ఇహ ఆపరేషన్‌కు ఎక్కడ్నించి తెస్తాడుడబ్బు: అక్కడికీ ఉష వంటిమీద ఒకటో అరో ఉన్న నగలు వెళ్ళనే వెళ్ళాయి అమ్మకానికి. ఏదో గుడ్డిలో మెల్లని దయాస్వభావి కనుక ఆడాక్టరు రోజూవచ్చి మందు వేయించుకోమని అంగీకారంగాసలహా ఇచ్చాడు: కంటికి బేండేజ్ లు: కళ్ళు తెరవలేడు: తెరిచినా మసకమసకలుగా కనుపిస్తాయి అటువంటి స్థితిలో బ్రతికి బావుకునేది లేకపోయినా, అదృష్టం ఉంటే చూపురాదా అనే ఆశతో; ఒక్కడూ వెడితే ఏకారు క్రిందైనా పట్టాడనే ప్రాణంపైన తీపికొద్దీ, ఉషని తీసుకెళ్ళమంటే పాపం ఆమే అదో దిన చర్యగా పెట్టుకుని తీసుకెడుతోంది.

నిజమే: కాని: ఇటీవల ఉష ప్రవర్తనలో కూడా కొంత మార్పు కనిపిస్తోంది. ఒక నాడిలాగే వర్షం వస్తున్న రాత్రి: ఆమె అతని మంచంమీదే కూచుని వుండగా "ఉషా: ఇహ ఈ జీవితానికి వెలుగు ఇంతేగదా: ఇంకీ శేషజీవితం ఎలా ముగుస్తుంది? నిన్నెలా పోషించను: పోనీ సంగీతమైనా చెప్పి నాల్గు రాళ్ళు తెచ్చుకుందామా: అని ఎంతో ఆశగా అడిగాడు భార్యని సలహా ఇమ్మని:

దానికి ఉష నసుగుతూ "చెప్పచ్చుగాని" అంటూ ఆగిపోయింది:

పోనీ సాహిత్యంలో ఉన్న ప్రవేశాన్ని పురస్కరించుకుని ఏ డిటెక్టివ్ లన్నా రాస్తే: అని తిరిగి అడిగాడు: దానికి ఏమనుకుందో ఏం భయపడిందో గాని 'వద్దండీ: వద్దు: నాకా పేరంటేనే భయం: అటువంటిది ఎదురుగుండా రాస్తే! అమ్మో ఇంకేమన్నాఉందా: అంది గద్గదికంగా: తనేమనాలో తేలీక ఊర్కో-వలసివచ్చింది:

కాని డాక్టరువల్ల ఆపరేషనే తప్పక చేయించుకోవాలి: అన్నమాటవిన్నదగ్గిర్నించీ ఉష కంటికి మంటికీ ఏడుస్తూ "మీకు గుడ్డితనం వస్తే బ్రతకలేనండీ: ఏవిషమో త్రాగి చద్దాం: అనేగోలచేస్తోంది. కాని వారం రోజుల్నించి చాలా మారిపోయింది ఉష:

అవును మరి: ఆపరేషన్ చేసినా సక్సెస్ ఫుల్ అని గ్యారంటీ ఇవ్వడంలేదు డాక్టర్లు: ఈ స్థితిలో: ఇలాంటి గుడ్డివాడితో ఏమిటనే అసహ్యం: ద్వేషం, కసి, క్రోధం ఆమెలో ప్రాణప్రతిష్ట చేసుకున్నట్టున్నాయి.

మొన్నమటుకు మొన్న తను అన్నం తింటూ మెతుకులు క్రింద పోసుకున్నాట్ట: ఎంతకసురుకుని: విసుక్కుందో ఉష: ఆమెలో కలిగిన ఈ మార్పుకు తనేం చేస్తాడు. ఏడ్వడం తప్పించీ: ఇలా కళ్ళుండనని తెలిస్తే పెళ్ళాడే వాడేకాదు: నిజమే తనామెకు అన్యాయం చేస్తున్నాడు: కానీ తెలిసి చేసాడా? అసలే వేదనలతో క్రుంగిపోతున్న తనకి: అంతా అగ్ని జ్వాలలకి ఆజ్యం పోసేవారేగానీ చల్లటి పన్నీటిజల్లు కురిపించి ఓదార్చి శాంతపర్చే వారు ఒక్కరూ లేరే? తనంధుడైతే తిండిపెట్టి పోషించలేడనే భావనకాబోలు: చిన్నప్పుడే పోయిన తల్లిదండ్రులు; కట్టుకున్న భార్యకరుకు తనం ఇహ ఎవరు తనకి ధైర్యం చెప్పేది. అయిపోయింది. ఇంతకీ తను దైవాపహతుడు. అందుకే ఇన్ని దెబ్బలు:

ఆలోచనా ప్రవాహంలో కొట్టుకుపోతున్న భాస్కర్ ఉలిక్కిపడి లేచాడు: అంతా చీకటి గాఢాంధకారం: ఏవో హాహాకారాలు: కర్ణ రోదనలూ: భయోత్పాత పరిణామాలు: కంపిత స్వరంతో ఉషా అంటూ గావుకేక పెట్టాడు వెలుగుకరువైన భాస్కర్.

దేనికి: అంటూ ఖంగున అడిగింది ఉష: 'విసుక్కోకు ఉషా: అయిపోయింది: నా కళ్ళు రెండూ పోయాయి. భాస్కర్ కంఠంలోంచి బరువుగా వెలువడ్డాయి ఈమాటలు: ఆ:అదిరి పడింది ఉష. ఆఖరుసారిగా అతని కనురెప్పలు తెరచి చూచి 'అమ్మో:అని హృదయ విదారకరంగా ఏడుస్తూ తెల్లగా అయిన కను

(తరువాయి 24వ పేజీలో)

యో, జాలిరొట్లు' మున్నగు భగ్న ప్రేమికుల విషాద ప్రేమగాథలు ఆ అంశాన్ని స్పష్టంగా ఋజువుచేశాయి: పెళ్ళిలేని ప్రేమ సంఘంలోని కొన్నికొన్ని కట్టుబాట్లకు లొంగి సంఘానికి వెరవాల్సుంటుంది. అల్లా వెలిచినా ప్రేమికులపెళ్ళికూడ ఈ సాంఘిక సమస్యలవల్లనే శిథిల శిల్పంలా చివరకు చిన్నాభిన్నమై ముక్కచెక్కలౌరని ఆ ప్రేమికులకు శోకంమిగిలి లోకంలో చీకటి అగుపిస్తుంది. విధి వక్రించినట్టనిపిస్తుంది.

ప్రేమలేని పెళ్ళి వైవాహిక జీవితంలో నరకతుల్యంగా ఉంటుందని కొందరు విజ్ఞులు, అను చిత్రాలు ప్రేక్షకులను (కొన్నివర్గాలను) ఆకట్టుకురిపించలేవు. ప్రేమకాటపట్టువైన శృంగారరస పోషణలేని కావ్యాలు రసోద్దీపితాలుగా రాణించలేవని రాటుదేలిన రసిక శిఖామణులు కొందరభివర్ణించారు. ప్రేమలేని నవలలు, కథలు అగుపించడం అరుదు. ప్రపంచం నింపుకొన్న ప్రేమలోని రకాల్లో ప్రేయసీప్రియుల ప్రేమకు ఎంతో ప్రాధాన్యత ఉన్నదన్న అంశాన్ని ఎవ్వరూకాదనలేరు. ప్రేమను గూర్చి ప్రబోధిస్తూ, 'ప్రేమకంటే ఎక్కువేముందిరా; ఎల్లకామన్ పదవులకన్న ప్రేమేఎక్కువరా! ప్రేమించు సుఖముకై, ప్రేమించుముక్తికై, ప్రేమించుప్రేమకై, ఏమింకవలెనురా?' అని అన్నారు బసవరాజువారు; ప్రేమలేనిపెళ్ళి దాంపత్యజీవితంలోని వ్యక్తులనెల్లా బాధిస్తుందో, పెళ్ళిలేనిప్రేమ సాంఘిక కట్టుబాట్లక్రిందబడి నలిగిపోవాల్సొస్తుంది; అందుకే ప్రేమగాథలు ఎక్కువ భాగం విషాదాంతంగా పరిణమిస్తుంటాయి. విశ్వసుందరమ్మగారి వచనాలమేరకు ప్రేమికులు చివరకు 'పూలమాలికలల్లినందుకు, కరకుకత్తులె కానుకాయెను; తేనెసుధలను చల్లినందుకు తేటిపోటుల కాటులాయెను.' అని విలపించి అసువులు బాయాల్సొస్తుంది. పవిత్రప్రేమ ప్రళయానికికూడ జంకకపోయినా, ప్రజలకు భయపడాల్సుంటుంది. పైన పేర్కొనబడ్డ పెక్కుకారణాలవల్ల ప్రేమ భగ్నమై విషపూరితమై చీకటిమయమవుతుంది.

ప్రేమలు ఫలించని ప్రేమికుల విషాదగాథల చరిత్రలే అల్లాంటివి, మరి!

(తరువాయి 6వ పేజీలో)

గ్రుడ్లని చూడలేక అతనిమీద వాలిపోయింది ఉమా: ఏడవకు:లోకంలోవున్న గ్రుడ్డివాళ్ళలో నేనొకడిని: వాళ్ళంతా ఏంచేస్తున్నారో నేనూ అదేచేస్తాను. నన్ను మటుకీ వదిలిపోవే:అంటూ ధైర్యం చెప్పసాగాడు భాస్కర్. కానీ ఉమ కన్నీళ్ళు ధారావాహినిగా ప్రవహిస్తున్నాయి. దూరంగా తీతువు అరుస్తూ పోయింది. కొంతసేపటికి అటుగా పాలపిట్ట ఎగిరిపోయింది: ఆకాశంలో కొంగలబారు చెట్టాపట్టాలతో పయనమై పోతున్నాయి:

రేడియోలో సన్నని బంగారుతీగ సానినట్టు ద్వారం వెంకటస్వామి వాయులీన్ ' ఓర చూపు చూచేది న్యాయమా' అని విన్పిస్తోంది:

పండిత డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
Diamond Jubilee
1898 1958
ఆయుర్వేదాశ్రమం(ప్రైవేట్)లిమిటెడ్,
మదరాసు-17.